

# శివ రహస్యం అమృత ధార



# శివ రహస్యం అమృత ధార



## అమ్మవారిని ఉద్దేశించి కుమారగణనాథులు చేసిన "వేదపాదస్తవం"

ఋషిపీఠం

అయం కుమారో మమ షణ్ముఖోఽసౌ గజాననోయం గణనాయకోయం!
ఇతి ప్రహృష్టా గిరిరాజకన్యా వచోవిదం వాచముదీరయంతి!!

దదర్శ దూరే న గజాననోసౌ కుమారమాలోక్య ముహుప్రహృష్టః!
ఇయం భవానీతి వదన్ కుమారః ప్రియం సఖాయం పరిషస్వజేతమ్!!

పశ్యాదరేణాద్య కుమార గౌరీ మహేశ్వర శ్రీ చరణారవిందమ్!
ద్రష్టుం ప్రవృత్తాపి నసానివృత్తా విశ్వాని దేవీ భువనాని చష్టా!!

సేఽయం గౌరీ నాట్య నారీ గణానాం కృత్వావజ్ఞాం సంజ్ఞయా సాదరం మామ్!
దృష్ట్వా హృష్టా త్వం ముఖాంభోజమాదౌ దేవం దేవం రాధసే చోదయన్తీ!!

సేఽయం మాతా సచ్చిదానంద భూతా గీతాఽసేయం వేదవేదాంత వృందైః!
మన్దం మన్దం సా చరన్తీ చ వాచాం ఏషా నేత్రీ రాధససూనృతానామ్!!

www.rushipeetham.org

శ్రీ శివరహస్య ప్రవచనాంతర్గతం

## దర్శనం వల్ల సిద్ధినిచ్చే లింగములు సిద్ధలింగములు

ఋషిపీఠం

వెళ్ళలేకపోయినా ఉన్నచోట ఆ లింగములు తలంచుకున్నా సిద్ధినిచ్చే శక్తి ఆ లింగములకు ఉంటుంది. అందులో కాశీ పరమసిద్ధ క్షేత్రం. కాశీ క్షేత్రంలో, నర్మదా తీరంలో ఉన్న సర్వలింగములూ సిద్ధలింగములే. గోదావరీ తీరంలోని త్ర్యంబకేశ్వరలింగం, గోకర్ణంలోని మహాబలేశ్వరలింగం, కోటిశంకర (కోటీశ్వర) లింగం, తీర్థేశలింగం, సంగమేశ్వరలింగం, సిద్ధలింగములు. శ్రీశైలంలో ప్రతి లింగమూ సిద్ధలింగమే. శ్రీశైలం లింగమయం.




శ్రీ శివరహస్య ప్రవచనాంతర్గతం

# శివ రహస్యం అమృత ధార



## సామవేదీయం

ఋషిపీఠం

ప్రత్యక్ష పరోక్షములలో గురుజనులను నిందించే వారు, శివనింద, విష్ణునింద చేసేవారు, దారిదోపిడీలు చేసేవారు, దొంగలు, ఇతరులమీద పడి బ్రతికేటటువంటి వారు, ద్యూతాది క్రీడలతో సంపాదించేటటువంటి వారు, పాషండులు (వేదమార్గభ్రష్టులు), భుజబలంతో ఇతరులను హింసించేవారు, మోసగాళ్ళు, భగవత్ చిహ్నములేవీ (భస్మధారణ, తిలకధారణ, పుండ్రధారణ) ధరించకుండా ఉండేవారు, సాధనలు చేయకుండా బ్రతికేటటువంటి వారు, లింగార్చనమో/సాలగ్రామార్చనమో లేకుండా బ్రతికేవారు, భగవన్నామ స్మరణ లేకుండా బ్రతికేవారు, రుద్రాక్ష/తులసి మాలలు ధరించనటువంటి వారు, పంచాక్షరి వంటి మహామంత్రములు విడిచిపెట్టినటువంటి వారు, క్షేత్రాలపట్ల విముఖత కలిగిన వారు, క్షేత్రాలలో వసించాలనే కోరికలేనివారు, భక్తులను దూషించే వారు, నివేదించని అన్నం తినేవారు, నరకాలకి చేరతారు.

**ఆలయాలను ధ్వంసం చేసిన వారు, ఆలయాలను దోచుకుంటున్న వారు, శివాలయాలలో పుష్పాలు మొదలైనవి దొంగిలించిన వారు, శివద్రోహులకు భజన చేసేటటువంటి వారు, శివుని నిందించడమే పనిపెట్టుకున్న వారు — వీరికి ఎన్ని కల్పాలు గడిచినా నరకం నుంచి విముక్తి ఉండదు.**

(శివరహస్యం ప్రవచనాంతర్గతం)

## బిల్వ వృక్షానికి నమస్కరిస్తూ చదువుకోవలసిన శ్లోకం

ఋషిపీఠం



బిల్వవృక్ష నమస్తేస్తు శివపూజన సాధన!
మూలతో భవరూపాయ మధ్యతో మృడరూపిణే!
అగ్రతః శివరూపాయ పత్రైర్వేదస్స్వరూపిణే!
స్కందే వేదాంతరూపాయ తరురాజాయ తే నమః!!
నమస్తే బిల్వతరయే భానుసోదరతే నమః!
శివపూజోద్యతాభీష్ట సాధనాయ నమోనమః!!

బిల్వవృక్షం మూలంలో శివుడు భవుడు అనే పేరుతోను, మధ్యంలో మృడ అనే పేరుతోను, అగ్రమునందు శివ అనే పేరుతోను, పత్రములందు వేదరూపంగాను, కాండమునందు వేదాంతరూపునిగాను, సూర్యునికి సోదరస్వరూపముగాను ఉన్నటువంటి బిల్వవృక్షరాజమునకు నమస్కారము అని రెండు చేతులూ దోయిలించి నమస్కరించి ప్రదక్షిణ చేయాలి.

www.rushipeetham.org

**శ్రీ శివరహస్య ప్రవచనాంతర్గతం**

# శివ రహస్యం అమృత ధార






# శివ రహస్యం అమృత ధార



ఉత్కృష్టవస్తువులు – క్షీరములలో ఆవుపాలు ఎలా శ్రేష్ఠమో. నేతులన్నింటిలో ఆవునెయ్యి ఎలా శ్రేష్ఠమో, సర్వ నైవేద్యాలలో పరమాన్నం ఎలా శ్రేష్ఠమో, వృక్షములలో బిల్వవృక్షం ఎలా శ్రేష్ఠమో, ఫలాలలో శ్రీఫలం(మారేడు) ఎలాంటిదో, అలంకారాలలో రుద్రాక్ష ఎలాంటిదో, సర్వజీవులలో శివభక్తుడు ఎలా గొప్పవాడో, స్త్రీలందరిలో గౌరీదేవి ఎలా గొప్పదో, సరోవరాలలో రుద్రసరోవరం ఎలాంటిదో, పురాలలో కాశీపురం ఎలాంటిదో, వాపీలలో జ్ఞానవాపి ఎలాంటిదో, మంటపాలలో ముక్తిమంటపం(కాశీలో విశ్వనాథమందిరం దగ్గర ఉన్నది) ఎలా గొప్పదో, సర్వలింగాలలో విశ్వేశ్వరలింగం ఎలాంటిదో, భూమియందున్న పర్వతాలలో హిమవత్పర్వతం ఎలా శ్రేష్ఠమో, నదులలో నర్మద ఎలాంటిదో, ఋషులలో అగస్త్యమహర్షి ఎంత గొప్పవారో, మంత్రములలో శివపంచాక్షరి ఎలాంటిదో, వేదంలో రుద్రాధ్యాయం ఎలాంటిదో, నాలుగు కాళ్ళ జంతువులలో వృషభం ఎలాంటిదో, విద్యలన్నింటిలో శివవిద్య ఎలాంటిదో, గృహాలలో అంతర్గృహం ఎలాంటిదో లోకములన్నింటిలో కైలాసం అలా శ్రేష్ఠము. అంతర్గృహం అనగా విశ్వనాథ జ్యోతిర్లింగం చుట్టూ ఉన్నటువంటి కొన్ని ప్రధాన మందిరములు కలుపుకొని అంతర్గృహం. విశ్వేశ్వరుని అంతఃపురంలాంటిది ఇది. కైలాసమునందు ఉన్న సుఖం ఎక్కడా ఉండదు. కైలాసం కాక శివునికి ఇష్టమైన స్థలములు – గౌరీహృదయం, కాశీ, శివభక్తుని చిత్తం. కైలాసం ఎంతో ఈ మూడూ అంతే. ఈ మూడింటిలో శివభక్తుని చిత్తం మరీ ఇష్టం.



www.rushipeetham.org

(శివరహస్యం ప్రవచనాంతర్గతం)




## ద్వాదశజ్యోతిర్లింగములు (శివరహస్యాంతర్గతం)


కేదారం ప్రథమం లింగం ఓంకారం తు ద్వితీయకం!
వైద్యనాథం తృతీయం స్యాత్ ఘృశ్శృణేశం చతుర్థకమ్!
నాగనాథం పంచమం స్యాత్ మహాకాలశ్చ షష్ఠకః!
భీమేశః సప్తమః ప్రోక్తా త్ర్యంబకం చాష్టమం విదుః!
విశ్వేశం నవమం లింగం వారాణస్యాం మహేశ్వరి!
శ్రీశైలో దశమంప్రోక్తః గోకర్ణేశో దశాధికః!
సేతుమూలే తు రామేశో ద్వాదశానామనుక్రమః!!

స్వయంభూ క్షేత్రములు, మహర్షులు తపస్సు చేయగా వచ్చిన క్షేత్రములు చాలా ఉన్నప్పటికీ ఈ జ్యోతిర్లింగాలను చూసినా, స్మరించినా ముక్తి తప్పకుండా లభిస్తుంది.

www.rushipeetham.org

# శివ రహస్యం అమృత ధార



# శివ రహస్యం అమృత ధార

## గణేశుడు చేసిన శివస్తుతి (శివరహస్యాంతర్గతం)

గణేశ త్రిగుణాతీత భగణాధీశమస్తక!
గర్జన్మేఘగణోద్భూతతటిద్గణజటామల వ్యోమకేశ భగవన్ శ్రుతిమౌళిస్తోమ సామవినుతాఖిలసోమ!
భూమభౌమమహిమాగమకామ ధూమధామబహుళద్యుతికంఠ!!
క్షయద్వీరమారాపహారాధ్య శంభో వీర ధీర సురశేఖరపాద!
ఘోరాంధకాసురనివర్హణ కాలకాల క్రూరాంతర త్రిపురగర్వహరావ్యయేశ!!
దహరగహనశేఖరోసి శంభో నిరవద్యాఖిలలోక సౌఖ్యభూమన్!
త్రిగుణగతివిదూర దర్శితాద్య ప్రకటిత వేదవచోభిరీడ్యపాద!!
కరే కురంగం స్వకపర్దగంగం హారే భుజంగం యమిహృత్సుసంగమ్!
వాలాకృతాంగం సితభస్మ సంగమ్ అనంగమాతంగహరం భజామి!!



www.rushipeetham.org

## మార్కండేయుని రక్షించిన సమయంలో యమునితో ఈశ్వరుడు చేసిన శాసనములు –

ఋషిపీఠం



- ఎవరైతే చంద్రశేఖరుని యొక్క దివ్యలింగాన్ని నియమంగా బిల్వదళాలతో పూజిస్తారో వారిని నువ్వు పూజించాలి.
- ఎవరు భస్మత్రిపుండ్రములు ధరిస్తారో.
- ఎవరు రుద్రాక్షమాలలు ధరిస్తారో,
- ఎవరు పంచాక్షరీజపం నిరంతరం చేస్తారో,
- ఎవరు శతరుద్రమంత్రజప అనురక్తులో వారిని నువ్వు పూజించాలి.
- నా భక్తులను ఎవరు ఆరాధిస్తారో వారిని కూడా నువ్వు ఆరాధించాలి.
- నా నామాన్ని భక్తితో అనేవారిని నువ్వు విడిచిపెట్టాలి.
- నా క్షేత్రాలలో ఎవరు దీక్షగా భస్మరుద్రాక్షలు ధరించి నన్ను పూజిస్తూ పంచాక్షరీజపం చేస్తూ ఉంటారో వారిని నువ్వు ఏనాడూ కూడా తాకరాదు.

ఆ క్షేత్రములు ఏమిటి అంటే వారణాసి, ఓంకారము, పుష్కరక్షేత్రము, త్ర్యంబకము, కేదారము, బృందావనము, శ్రీశైలము, సప్తపురులు, గోకర్ణము, ప్రయాగ, నాగేశ్వరక్షేత్రం, మధ్యార్జునం(తమిళనాడు), శ్రీకాళహస్తి, మహేంద్రపర్వతం, నర్మదాతీరంలోని క్షేత్రములు.

శివభక్తుల గృహాలలోకి నువ్వు వెళ్ళడానికి వీలులేదు.

(శివరహస్య ప్రవచనాంతర్గతం)

www.rushipeetham.org


# శివ రహస్యం అమృత ధార






# శివ రహస్యం అమృత ధార

## దధీచి చేసిన శివస్తుతి




గంగాచంద్రకళాధర త్రిజగతాం కామాన్నపూర్ణార్ధధృక్!
తూర్ణం మే హృది చింతితం దిశ విభో పాహీశ మామర్భకమ్!
ఊర్ణాచక్రనికాశసంసృతిమహాచక్రేథ బద్ధాంగకమ్!
త్వామేవాభిముఖం ప్రయామి శరణం మామధ్య సాంబ ప్రభో!!

నేను పిల్లవాడిని, నన్ను నువ్వు రక్షించు. గంగను, చంద్రుడినీ ధరించిన వాడవు, అన్ని అభీష్టములనూ నెరవేర్చే అన్నపూర్ణమ్మ నీ శరీరం సగంలో ఉంది. నన్ను కేవలం ఐశ్వర్యములతోనే కాకుండా కైవల్యానికి కావలసిన శివజ్ఞానం ప్రసాదించు. ఎందుకంటే ఈ సంసారంలో తిరగడం గొప్ప విషయం ఏమీ కాదు. సాలీడు గూడువలె ఉన్నటువంటి సంసారంలో చిక్కుకుపోయిన పురుగులా ఉన్న నన్ను నువ్వే రక్షించాలి.



ఋషిపీఠం



వివాహ సమయంకంటే ముందు అల్లుడిని చూడాలని ఉబలాటపడిన మేనాదేవి శివుడిని చూపించమని నారదుని కోరింది.ఎంతో అందగాడిగా ఊహించుకుంటూ నారదునితో పాటు కోట బురుజుపైకి ఎక్కింది. అది తెలిసిన శివుడు ప్రమథ గణాలకు సైగ చేశాడు. శివుడు చక్కగా వరవేషంతో ఉన్నాడు. అందరూ అందంగా తయారై చక్కగా వస్తున్నారు. శివుని సైగ అర్థం చేసుకున్న ప్రమథ గణాలు అందరూ వికృతంగా తయారయ్యారు.

పరమశివుడు కూడా అయిదు తలలతో జోగుతున్న కళ్ళతో ఈగలు ఝుమ్మని ముసురుతున్న పచ్చి ఏనుగుతోలు కప్పుకొని పుఱ్ఱెల దండలు వేసుకొని గోచరించాడు. బంగారు తొడుగులు తొడిగిన కొమ్ములతో ఉన్న వృషభం ముసలి ఎద్దుగా మారిపోయింది. మేనాదేవి ఇలా ఉన్న శివుడిని బురుజుపైనుంచి చూసి మూర్ఛపోయింది. ఇలాంటి వాడికి చస్తే పిల్లనివ్వను పొమ్మంది మేనాదేవి. ఎంతమంది చెప్పినా ఆమె వినలేదు. బ్రహ్మదేవుడు నారదునితో చెప్పి కొంచెం శివుని బ్రతిమలాడవయ్యా అంటే నారదుడు వెళ్ళి ఏమిటి స్వామీ ఈ ఆకారం అనగా శివుడు ఆమె బుద్ధి తెలిసి తత్త్వజ్ఞానం చెప్పాలని ఇలా వచ్చాను అన్నాడు. నారదుడు బ్రతిమలాడగా మళ్ళీ వెంటనే అందంగా మారిపోయాడు.

(శివరహస్యాంతర్గతం)

వసితంబు కర్పూర పాళి కస్తూరికా భరితాంగ రాగ సంపద వహించె
పచ్చి ఏనుగు తోలు పసిడికమ్ములతోడి పట్టు పచ్చడము విభ్రమము దాల్చె
భుజమధ్యమున గ్రాలు భోగిభోగంబులు తారహారముల చందంబునొందె
చికిలించు నెరగంటి చిగురుమోడుపు రెప్ప హరితాళ తిలకంబు గరిమ వడసె!!

ఋషిపీఠం

అంతవరకూ ఉన్న చితాభస్మం చందనంలా మారిపోయింది. వ్రేలాడుతున్న పాములన్నీ హారాలుగా మారిపోయాయి. అంత జటాజూటం అందమైన శిగగా మారిపోయింది. నెలవంక అలంకరించుకున్న చూడామణిగా మారింది. ఫాలనేత్రం కళ్యాణ తిలకంగా మారిపోయింది. వరవేషంలో శివుడు అద్భుతంగా భాసించాడు.

www.rushipeetham.org

# శివ రహస్యం అమృత ధార



ఋషిపీఠం

యో మే మంద ప్రదోషే వృషవృషణకరస్తుంగలింగే హి శృంగే!
సంపశ్యేత్ స తు మందపాపనిచయః పుణ్యాద్రిసంఘైర్యుతః!
కిం తస్యావభృథశ్రమైర్వరమహాదానైశ్చ దీనావనైః!
ధర్మస్యాశ్రయతః సదైవ స హి మే హృత్పంకజే సంస్థితః!!

శనివారం ప్రదోషం నాడు శివాలయానికి వెళ్ళి ఒకచేత్తో వృషభం యొక్క వృషణం స్పృశిస్తూ మరొక చెయ్యి శృంగముల మధ్య పెట్టి నన్ను దర్శించిన వాడి దగ్గర కుప్పలుగా పేరుకుపోయిన పాపములు దగ్ధమౌతాయి. అలా నమస్కరించే వాడికి అవబృథస్నానాలు, దానాల వల్ల వచ్చే ఫలితం అంతా పొంది ధర్మదేవత అనుగ్రహం పొంది తద్వారా నా కృపను పొందుతాడు. అనగా సర్వయజ్ఞముల ఫలితం పొందుతాడు అని అర్థం.

www.rushipeetham.org

ఋషిపీఠం

దంతిని దారు వికారే దారు తిరోభవతి సోఽపి తత్రైవ
జగతి తథా పరమాత్మా పరమాత్మన్యపి జగతి తిరోభవతి!!


జగత్తు లేదు, పరమాత్మ ఉన్నాడు. పరమాత్మ ఉన్నాడు అని తెలిస్తే జగత్తు లేదు అనేది ఎలాగూ తెలుస్తుంది. ఇది ఎలాంటిది అంటే ఒక అందమైన బొమ్మతో ఏనుగు బొమ్మను చేశారు. ఏనుగు అనుకొని చూస్తే కఱ్ఱ అని తెలిసిపోయింది. ఏనుగు అని చూస్తున్నంతసేపూ అందులో ఉన్న material కఱ్ఱ అయినా కఱ్ఱ అనే స్ఫురణలేదు. ఏనుగే కనబడింది. కఱ్ఱ అని తెలిశాక ఏనుగు కనబడట్లేదు. ఏనుగు అనే భావం కఱ్ఱలో లీనమైపోయింది. అసత్యం సత్యంలో లీనమైపోయి సత్యం మిగిలిపోయింది. అలాగే జగత్తు ఏనుగు అనిపిస్తున్నంతసేపూ పరమాత్మ అనే కఱ్ఱ తెలియదు. పరమాత్మ అనే కఱ్ఱ తెలిశాక జగత్తు అనే ఏనుగు తెలియదు. ఇది తెలిస్తే మొత్తం తెలిసిపోయింది.


– (సదాశివ బ్రహ్మేంద్రస్వామి వారు)

శివ రహస్యం ప్రవచనాంతర్గతం

www.rushipeetham.org

# శివ రహస్యం అమృత ధార



# శివ రహస్యం అమృత ధార

## పంచముఖ ధ్యాన శ్లోకములు - ౧

ఋషిపీఠం

చతుర్వేదములు, ప్రణవం కలిపితే అయిదు. ఒక్కొక్క ముఖం ఒక్కొక్క వేద స్వరూపం. శివుని యొక్క పంచముఖ తత్త్వం ఒక ఉపనిషత్తు. ఆ అయిదూ తెలుసుకోగలిగితే విశ్వరహస్య విజ్ఞానం తెలుసుకున్నట్లే. పరమశివుని అయిదు ముఖములు తలంచుకున్న వారికి అయిదు తత్త్వములూ శివంకరమై, క్షేమంకరమై శివతత్త్వ సాధనకు ఉపకారకరమై తరింపజేస్తాయి. శివుని యొక్క తత్త్వమునందు పంచముఖ ధ్యానం చాలా విశేషమైనది. ఇందులో ఒక్కొక్క ముఖాన్ని ధ్యానిస్తే తన్ముఖం తద్దిశలో మనల్ని రక్షిస్తుంది. ఈ ముఖాలను ధ్యానిస్తే వేదములను ధ్యానించి ఉపాసించినంత ఫలితం.

శివరహస్య ప్రవచనాంతర్గతం



ప్రాలేయాచల మిందుకుంద ధవళం గోక్షీరఫేన ప్రభం
భస్మాభ్యంగమనంగ దేహదహన జ్వాలావళీలోచనం
విష్ణుబ్రహ్మ మరుద్గణార్చిత పదం ఋగ్వేద నాదోదయం
వందేహం సకలం కళంకరహితం స్థాణోర్ముఖం పశ్చిమం!!

సద్యోజాత ముఖం పశ్చిమవదనం. ఈ వదనాన్ని ముందు ధ్యానం చేశారు. ఇది ఋగ్వేద స్వరూపం. తెల్లని ముఖం సద్యోజాత ముఖం. మంచుకొండవలె, వెన్నెల వలె, మల్లె వలె, ఆవుపాలవలె ఉన్న తెల్లని ముఖం. మూడు కళ్ళతో ఉన్నది, భస్మము ధరించినటువంటిది. దేవతలచే అర్చించబడుతూ ఋగ్వేదనాదాన్ని ఉదయింపజేస్తున్నటువంటి కళంకరహితమైనటువంటి స్థాణువు యొక్క పశ్చిమముఖానికి నమస్కారము.

www.rushipeetham.org



## పంచముఖ ధ్యాన శ్లోకములు - ౨

ఋషిపీఠం

గౌరం కుంకుమ పంకిలం సుతిలకం వ్యాపాండు గండస్థలం

భ్రూవిక్షేప కటాక్ష వీక్షణలసత్ సంసక్త కర్ణోత్పలం

స్నిగ్ధం బింబ ఫలాధరం ప్రహసితం నీలాలకాలంకృతం

వందే యాజుష వేదఘోష జనకం వక్త్రం హరస్యోత్తరం!!


శివరహస్య ప్రవచనాంతర్గతం

ఉత్తరముఖ వర్ణన. ఇది యజుర్వేద స్వరూపం. ఇది ఎర్రని కాంతితో ఉంటుంది. చక్కని తిలకం దాల్చి ఉంటుంది. తనయొక్క కటాక్షములతో లోకాన్ని రక్షిస్తూ ఉన్నటువంటి వాడు, దివ్యమైనటువంటి నల్లకలువలు చెవులనుంచి వ్రేలాడుతున్నటువంటి వాడు, ఎఱ్ఱని పెదవులతో చిరునవ్వులు నవ్వుతున్నటువంటి వాడు, నల్లని కురులు కలిగినటువంటి వామదేవునికి నమస్కారము.


www.rushipeetham.org


# శివ రహస్యం అమృత ధార




# శివ రహస్యం అమృత ధార



# శివ రహస్యం అమృత ధార




# శివ రహస్యం అమృత ధార

## పంచముఖ ధ్యాన శ్లోకములు - ౫

ఋషిపీఠం



శివరహస్య ప్రవచనాంతర్గతం

వ్యక్తావ్యక్త నిరూపితంచ పరమం శుద్ధాంశసత్వాధికం
తస్మాదుత్త(మ)ర తత్త్వమక్షరమిదం ధ్యేయం సదా యోగిభిః
ఓంకారాది సమస్త మంత్రజనకం సూక్ష్మాతిసూక్ష్మం పరం
ధ్యాయేత్ పంచమమీశ్వరస్య వదనం ఖవ్యాపి తేజోమయం!!

ప్రణవం మొదలుకొని సమస్త మంత్రములకూ మూలమైనటువంటి శబ్దగుణకమైన ఆకాశమే తన స్వరూపముగా కలిగినటువంటి ఈశానముఖానికి నమస్కారము.

ఏతాని పంచ వదనాని మహేశ్వరస్య యే కీర్తయంతి మనుజాస్సతతం ప్రభాతే!
గచ్ఛన్తి తే శివపదం రుచిరైర్విమానైః క్రీడన్తి శంకర గణైస్సతతం శివాగ్రే!!

ప్రాతఃకాలంలో ఎవరైతే ఈ అయిదు వదనములను ధ్యానం చేస్తారో వారు ఇహజీవితం హాయిగా ఉండడమే కాకుండా అంతమునందు దివ్యమైన విమానములతో శివపదాన్ని చేరుకుంటారు. శంకరగణాలతో అక్కడ ఆడుకుంటారు అని వివరించారు.

www.rushipeetham.org

## భస్మానికి వేదం చెప్పిన పేర్లు

ఋషిపీఠం



శ్రీ శివరహస్య ప్రవచనాంతర్గతం

భస్మనః పంచనామాని శృతిగీతాని వై ద్విజ! విభూతిర్భసితం భస్మ క్షారం రక్షేతి చ క్రమాత్!!
భాసక జ్ఞానదానేన భస్మేతత్కీర్తితం సదా! ఐశ్వర్యదానాత్సా భూతిర్భసితం పాపనాశనాత్!!
క్షారం రక్షా చ వై పాపక్షరణాద్రక్షణాత్తథా! జాబాలైర్నితరాముక్తం భస్మ పాపభయాపహమ్!!

– అవి విభూతి, భసితం, భస్మము, క్షారం, రక్ష.

జ్ఞానాన్నిస్తుంది గనుక భస్మము అని, ఐశ్వర్యం ఇస్తుంది గనుక విభూతి అని, పాపములను క్షరింప(నశింప)జేస్తుంది గనుక క్షారం అని, రక్షణను ఇస్తుంది గనుక రక్ష అని పేర్లు.

www.rushipeetham.org

# శివ రహస్యం అమృత ధార

శివరహస్య ప్రవచనాంతర్గతం



చందనంతో లేపితమైన శివలింగాన్ని చూసినట్లయితే వానికి సంసారభుజంగము యొక్క విషబాధ ఉండదు. అవయవములు సరిగా లేనివారు చందనలేపిత లింగాన్ని చూసినట్లయితే అవిటితనం పోగొడుతుంది.

అవిటితనం అనగా అన్ని ఇంద్రియాలూ సరిగా పనిచేయకపోవడం అని మాత్రమే కాదు విద్య నేర్చుకుంటున్నప్పుడు ఆ విద్యలో/జపం చేసుకుంటున్నప్పుడు పూర్ణత్వం రాకపోవడం కూడా అవిటితనమే. అనగా సాధనలో అసంపూర్ణ స్థితిని అవిటితనం అనుకుంటే శివారాధన చేయగలిగినంత చేసినా ఆ అసంపూర్ణాన్ని సంపూర్ణం చేస్తాడు పరమేశ్వరుడు అని భావం.

ఋషిపీఠం

www.rushipeetham.org

## కాశీలో ఉన్నవారు నిరంతరం స్మరణ చేసుకోవలసిన విశ్వేశ్వర నామాలు

ఋషిపీఠం

సర్వదా శివ కాశీశ మహేశ మృడ శంకర! విశ్వనాథేతి నామాని జపత్యయమనాకులః!!
ఏతాని పంచనామాని మమ దివ్యాని శైలజే! కాశ్యామనేకలింగాని స్థాపితాని యథావిధి!!

— శివ, కాశీశ, మహేశ, మృడ, శంకర, విశ్వనాథ

ఈ ఆరు విశ్వేశ్వర నామములు ఇదే క్రమంలో కాశీవాసులు నిరంతరం జపించుకోవాలి.



(శివరహస్యం ప్రవచనాంతర్గతం)

శ్రీ శివాయ నమః!
శ్రీ కాశీశ్వరాయ నమః!
శ్రీ మహేశాయ నమః!
శ్రీ మృడాయ నమః!
శ్రీ శంకరాయ నమః!
శ్రీ విశ్వనాథాయ నమః!



www.rushipeetham.org

# శివ రహస్యం అమృత ధార



## ధర్ముడు చేసిన శివస్తుతి

ఋషిపీఠం

దక్షపక్షకృతశిక్ష మహోక్షోద్వాహితాక్షతిలకాసురవీక్ష!
కుక్షిగాఖిలజగద్గతధాక్షిః పక్షివాహసుతకాయవిలక్షమ్!!
భూమిమండలతలాతిజమూలం కోలరూపహరిణా న విలోకి!
అబ్జజాండజగతీ వివదేతే పాదమౌళికలనే తవ శంభో!!
సింధూనిషంగం వృషభం తురంగం మహాంగచర్మాంబరముద్యాతాంగమ్!
ఇందూత్తమాంగం హరయే రథాంగం భూతే మహోక్షాంగగతం హృదక్షగమ్!!

(శివరహస్య ప్రవచనాంతర్గతం)

www.rushipeetham.org



## అమ్మవారు చేసిన శివస్తుతి


ఋషిపీఠం

హరహరపరిపాహి దీనబంధో పురహర దేవ దయానిధాన ధీర!
మురహరపరిపూజితాంఘ్రిపద్మ ప్రకటసుధాకర శేఖరోరువీర!!
కరివరఖరచర్మవస్త్ర శంభో హ్యురగవరోత్తమహార మారమార!
పరిపాహి దయానిధాన భర్గ త్రినయన కాలకలావిహీనదేహ!!
శ్రుతివరతురగోత్తమాద్య శంభో గరగళనీల తమాలపుష్పమౌళే!
భవభయహర కారణాతిగాంతకారే హరిగిరిశరకార్ముకాక్తపాణే!!
పరిపాహి విభో త్రిశూలపాణే నరహరికృత్తివసాన బాలపాల!
విధికంధరహంసశోభిహస్తపద్మానలనయనాగ్నివిదగ్ధకామదేహ!!

www.rushipeetham.org

(శివరహస్య ప్రవచనాంతర్గతం)

# శివ రహస్యం అమృత ధార






# శివ రహస్యం అమృత ధార

## అమ్మవారిని గురించి విష్ణువు చేసిన స్తోత్రమ్ - శివరహస్యాంతర్గతం

జయమాతర్జగద్వంద్యే జయ విశ్వేశ్వరప్రియే! జయకళ్యాణదే భవ్యే జయ సౌభాగ్యసంశ్రయే!

జయ కళ్యాణనిలయే జయ వేదాంతసంస్తుతే!!

జయ పుణ్యైక నిలయే జయ కారుణ్యసంశ్రయే! జయ వేదాంత సంవేద్యే జయ నిత్యే నిరంజనే!!

జయ విద్యైకనిలయే జయాపర్ణే జయామలే! జయ మంజులమందారపుష్పమాలావిరాజితే!!

జయనీలోత్పలానీలలసన్నయనభాసురే! జయసర్వకళాపూర్ణ చంద్రబింబనిభాననే!!

జయ విద్రుమబింబాభభవ్యాధరవిరాజితే! జయ దాడిమబీజాభదంతరాజివిరాజితే!!

జయశార్ఙ్గనిభానీలభ్రూవల్లీసమలంకృతే! జయ భృంగావళీతుల్యకేశపాశవిరాజితే!!

జయ సిందూరసంబంధసీమంతలలితాలకే! జయ సన్నీరసంబద్ధఘుసృణారుణభాలకే!!

జయ కంబుసమానాభకంతమండలశోభితే! జయ హేమమృణాలాభ బాహువల్లీవిరాజితే!!

జయ కోకనిభారక్తహస్త పద్మ విరాజితే! జయ కారుణ్యపీయూషపూర్ణ వక్షోజశోభితే!!

జయ కామజయోత్పన్నరోమరాజివిరాజితే! జయ త్రివలిసంబద్ధ మనోహరకృశోదరే!!

జయ సిందూరకదళీసన్నిభోరుమనోహరే! జయ దేవర్షిగంధర్వప్రణమత్పదపంకజే!!

జయానవద్యే నిర్ద్వంద్వే నిర్మలే లయవర్జితే! జయ విద్యే మహావిద్యే జయానందే జయోత్తమే!!

జయ లీలావిలాసార్థ స్వీకృతానంతవిగ్రహే! జయమౌనిమనోరమ్య సింహాసన వరాశ్రయే!!

జయరత్నోచ్చనిలయ రత్నావళి విరాజితే! జయ దివ్యమణిభ్రాజద్వేమాభరణభూషితే!!

జయ మాతర్మహాదేవి జయ మాతర్మహేశ్వరి! జయ మాతస్త్రినయనే జయ మాతః సురేశ్వరి!!

జయ మాతః ప్రసీద త్వం జయ మాతః శివప్రియే! జయ మాతః కృపాపూర్ణే జయ మాతః పరాత్పరే!!

కిం ధ్యాయతే త్వయా దేవి ధ్యాతవ్యం తవ కిం శివే! ధ్యేయా త్వమేవ సర్వేషాం భుక్తిముక్తి ప్రదాయినీ!!

ధేయధ్యాతవ్యశూన్యా త్వం ధ్యానగమ్యాసి నః శివే! దాసాస్తవైవ సర్వేపి వయం బ్రహ్మాదయః శివే!!

దాస్యస్తవాస్మదాదీనాం దేవానాం వనితాః శివే! దేవతాసార్వభౌమస్య శివస్యార్ధాంగభాగినీ!!

**చాలా అద్భుతమైన స్తోత్రం ఇది. వేదములయందు చెప్పబడుతున్న దేవీసూక్తముల సారం ఇది.**

**పారాయణయోగ్యమైనది.**

# శివ రహస్యం అమృత ధార

శివరహస్య ప్రవచనాంతర్గతం



చందనంతో లేపితమైన శివలింగాన్ని చూసినట్లయితే వానికి సంసారభుజంగము యొక్క విషబాధ ఉండదు. అవయవములు సరిగా లేనివారు చందనలేపిత లింగాన్ని చూసినట్లయితే అవిటితనం పోగొడుతుంది.

అవిటితనం అనగా అన్ని ఇంద్రియాలూ సరిగా పనిచేయకపోవడం అని మాత్రమే కాదు విద్య నేర్చుకుంటున్నప్పుడు ఆ విద్యలో/జపం చేసుకుంటున్నప్పుడు పూర్ణత్వం రాకపోవడం కూడా అవిటితనమే. అనగా సాధనలో అసంపూర్ణ స్థితిని అవిటితనం అనుకుంటే శివారాధన చేయగలిగినంత చేసినా ఆ అసంపూర్ణాన్ని సంపూర్ణం చేస్తాడు పరమేశ్వరుడు అని భావం.

ఋషిపీఠం

www.rushipeetham.org